దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 247 | సోమవారం 14. 9. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## సుఖసంతోషాలు నింపాలని గణనాథుడిని ప్రార్థిస్తున్నా

: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో పూజించే వినాయక చవితి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలకు ప్రతీకగా నిలుస్తుందని, గణనాథుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సంతోషం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు. సహజసిద్ధమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి, పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించాలని, వినాయక మండపాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు, ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు. పండుగను కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జరుపుకోవడం ద్వారా సోదరభావం, సామాజిక ఐక్యత మరింత బలపడుతుందని టీపీసీసీ చీఫ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించి, ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని గణనాథుడిని ప్రార్థిస్తున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు.

# ఐక్యంగా ఉంటేనే మీకు కోటా.. వాటా..




## బ్రిక్స్ సదస్సులో ప్రధాని దూకుడు.. మూడు రోజుల్లో 15 ద్వైపాక్షిక సమావేశాలు..!



స్వదేశంలో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధాని నరేంద్ర మోడీ( దూకుడు చూపించారు. ఢిల్లీ డిక్లరేషన్()కు ఏకగ్రీవంగా ఆమోదం లభించడంలో కీలకంగా వ్యవహరించడమే కాకుండా ద్వైపాక్షిక సమావేశాలతో బిజీగా గడిపారు. । బ్రిక్స్ సదస్సులో ప్రధాని దూకుడు.. మూడు రోజుల్లో 15 ద్వైపాక్షిక సమావేశాలు..! స్వదేశంలో జరిగిన బ్రిక్స్-2026 సదస్సులో ప్రధాని నరేంద్ర మోడీవీశీఃఅ) దూకుడు చూపించారు. 18వ బ్రిక్స్ సమావేశాలకు అధ్యక్షత వహించిన మోడీ 'న్యూ ఢిల్లీ డిక్లరేషన్‌కు ఏకగ్రీవంగా ఆమోదం లభించడంలో కీలకంగా వ్యవహరించడమే కాకుండా ద్వైపాక్షిక సమావేశాలతో బిజీగా గడిపారు. మూడు రోజుల్లోనే ఆయన 15 సమావేశాలు నిర్వహించారు. బ్రిక్స్ దేశాధినేతలు, ప్రతినిధులతో పాటు ఈ సదస్సుకు విచ్చేసిన అంతర్జాతీయ సంస్థల అధిపతులతో మోడీ దౌత్య చర్చలు జరిపారు. న్యూ ఢిల్లీలోని భరత మండపంలో నిర్వహించిన బ్రిక్స్ 2026 సమావేశాల్లో ప్రధాని నరేంద్ర మోడీ ద్వైపాక్షిక చర్చలకు అధిక ప్రాధాన్యమిచ్చారు.

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్



తొలి సమయం హైదరాబాద్

। వినాయక చవితి పర్వదినం సందర్భంగాతెలంగాణ ప్రజలకు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించి, విజయాలను అందించే దైవంగా, వినాయకుణ్ణి హిందూ సమాజం కొలుచుకుంటుందని అన్నారు. వార్తాపత్రిక చందాదైవ పూజలను, ధార్మిక క్రతువులు విఘ్నేశ్వరుని పూజతో ప్రారంభించడం ద్వారా హిందూ సంప్రదాయాల్లో గణనాయకునికి తొలి ప్రాధాన్యతనిస్తామని కేసీఆర్ తెలిపారు. వాడ వాడలా మండపాలు ఏర్పాటు చేసుకుని తొమ్మిది రోజుల పాటు గణేశ్ నవరాత్రులు జరుపుకుంటూ, పిల్లలు పెద్దలు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు నిర్వహిస్తారని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం తిరిగి గాడినపడి, పాడి పంటలతో తెలంగాణ రైతు కుటుంబాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా దీవించాలని కోరుతూ, ఏకదంతున్ని కేసీఆర్ ప్రార్థించారు. మిగతా 2 లో

## మంత్రి పదవి పోయిందన్న బాధ లేదు.. కానీ కొండా సురేఖ



తొలి సమయం హైదరాబాద్

తాను కాంగ్రెస్ పార్టీని వీడుతున్నానన్న ప్రచారాన్ని కొట్టిపారేసిన కొండా సురేఖ మంత్రి పదవి పోయినందుకు బాధ లేదు, కానీ కారణం చెప్పకపోవడమే ఆవేదన కలిగించిందిభవిష్యత్తులోనూ కాంగ్రెస్ టికెట్‌పైనే పోటీ చేస్తామని స్పష్టం చేసిన కొండా దంపతులుస్థానిక నేతలపై పరోక్షంగా విమర్శలు గుప్పించిన మాజీ మంత్రిత్వరలో తన భర్త కొండా మురళికి పదవి వస్తుందన్న సంకేతాలు ఉన్నాయని వెల్లడితాను కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్టుగా కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారానికి మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే కొండా సురేఖ ఫుల్ స్టాప్ పెట్టారు. ఆ వార్తలన్నీ నిరాధారమైనవని, కేవలం కల్పిత కథనాలని ఆమె కొట్టిపారేశారు. తన భర్త కొండా మురళితో కలిసి ఆదివారం వరంగల్‌లో పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మిగతా 2 లో

## తెలంగాణలో గట్టి వానలు..



హైదరాబాద్: తెలంగాణలో వర్షాలు దంచికొడుతున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తోడు ఆదివారం ఉదయం కూడా పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా యాదాద్రి-భువనగిరి, జనగామ, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి-కొత్తగూడెం ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్, పెద్దపల్లి జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణలో నాలుగు జిల్లాలకు ఎల్లో అలర్ట్ విధించారు. వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రైసిటీల్లో ఉదయం నుంచి 9 గంటల మధ్య మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే రాత్రంతా భారీ వర్షాలు కురిసిన యాదాద్రి-భువనగిరి, మహబూబాబాద్, సూర్యాపేటలోని కొన్ని ప్రాంతాలు, నల్గొండలోని కట్టంగూర్ ప్రాంతాల్లో మరో రెండు గంటల పాటు మోస్తరు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించారు.

మెదక్, సిద్దిపేట, మెద్చల్-మల్కాజిగిరి, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాల్లోనూ వర్షాలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. హైదరాబాద్‌లోనూ మోస్తరు వర్షం కురుస్తోంది. ఉదయం 8 గంటల వరకు నగరంలోని చాలా ప్రాంతాల్లో ఎడతెరిపిలేని మోస్తరు జల్లులు కొనసాగే అవకాశం ఉండగా.. దక్షిణ హైదరాబాద్‌లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇక గత 24 గంటల్లో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో 120--200 మిల్లీమీటర్ల వరకు భారీ వర్షపాతం నమోదైందని తెలంగాణ వెదర్‌మ్యాన్ పేర్కొన్నారు. యాదాద్రి-భువనగిరి, జనగామ, మహబూబాబాద్, వరంగల్, భద్రాద్రి-కొత్తగూడెం, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు కొంతవరకు మెరుగుపడ్డాయని తెలిపారు. రాబోయే రోజుల్లో దక్షిణ తెలంగాణలోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు.

## భారతీయ భాషలు దేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు

హైదరాబాద్: భారతదేశ భిన్నత్వంలో ఏకత్వానికి భారతీయ భాషలు ప్రతిబింబాలని, అవి దేశ సమున్నత సాంస్కృతిక వారసత్వానికి అమూల్యమైన ప్రతీకలని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. ఈ నెల 14 వ తేదీన జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా ప్రజలకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శుభాకాంక్షలు తెలిపారు. హిందీతో పాటు భారతీయ భాషల పరిరక్షణ, ప్రోత్సాహం ద్వారా మన సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. భాషలు ప్రజలను అనుసంధానిస్తూ పరస్పర అవగాహన, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని, భాషా వైవిధ్యాన్ని గౌరవించడం ద్వారా జాతీయ సమైక్యత మరింత బలోపేతం అవుతుందని గవర్నర్ ఆకాంక్షించారు.



## సముద్రంలో మునిగిపోయిన పడవ.. ఆరుగురు మృతి.. 130 మంది గల్లంతు..!



ఇండోనేషియాలో ఘోర నౌక ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతిచెందారు. మరో 130 మంది గల్లంతయ్యారు. మొత్తం 213 మంది ప్రయాణికులు, 30 మంది సిబ్బందితో కలిపి 243 మందితో ప్రయాణిస్తున్న 'వర్గో ట్రాన్స్‌పోర్ట్ 8' అనే నౌక జావా సముద్రంలో మునిగిపోయింది. ఈ పెను విషాదంలో ఇప్పటివరకు 107 మందిని సహాయక బృందాలు సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయి. మరో ఆరుగురి మృతదేహాలను వెలికితీశాయి. ఇంకో 130 మంది ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ప్రయాణికుల సంఖ్యకు, వాస్తవంగా నౌకలో ఉన్నవారి సంఖ్యకు తేడా ఉండటం ఇక్కడ సర్వసాధారణమని, దాంతో గల్లంతైన వారి కచ్చితమైన సంఖ్యను నిర్ధారించడం కష్టంగా మారిందని అధికారులు చెబుతున్నారు.

# చరిత్రను తొక్కిపెడుతున్నారు

- తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహణలో రాజకీయాలు
- పాఠ్యపుస్తకాల్లో విమోచన చరిత్రను చేర్చాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు
- ఆపరేషన్ పోలో అమరవీరులకు ఘన నివాళి

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సెప్టెంబర్ 17వ తేదీ అసలు చరిత్రను.. పాలకులు ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం తొక్కిపెడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మండిపడ్డారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. మజ్లిస్ పార్టీకి భయపడి వెనకడుగు వేయగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తీరు ప్రవరిస్తోందన్నారు. గాంధీ భవన్‌లో కేవలం పార్టీ కార్యక్రమంగా జరుపుకుంటూ.. 'ప్రజాపాలన' పేరిట అసలు చరిత్రను మరుగున పరుస్తోందని విమర్శించారు. ఆపరేషన్ పోలో ప్రారంభదినం (భారత్‌లో హైదరాబాద్ సంస్థానం విలీనానికి 1948 సెప్టెంబర్ 13న చేపట్టిన ఆపరేషన్) సందర్భంగా.. తెలంగాణ రాష్ట్ర విమోచన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ట్యాంక్ బండ్‌పై చారిత్రక యుద్ధ ట్యాంక్ వద్ద అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన వీరోచిత పోరాటం ఫలితంగానే హైదరాబాద్ సంస్థానానికి విముక్తి లభించదన్నారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభబాయ్ పటేల్ దృఢ నిర్ణయం, కేఎం మున్షీ చొరవ, భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ పోలో' లేకపోతే నేడు హైదరాబాద్ పరిస్థితి ఎలా ఉండేదో ఊహించడానికే భయం వేస్తోందన్నారు. పాఠ్యపుస్తకాల్లో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన పోరాట చరిత్రను సమగ్రంగా చేర్చాలని డిమాండ్ చేశారు.

ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ వీర బైరాన్‌పల్లి, అప్పంపల్లి వంటి ప్రాంతాలలో నేలకొరిగిన వీరుల త్యాగాలు తెలంగాణ విమోచన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. విమోచన చరిత్రను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ విమోచనం కోసం పోరాడిన సైనికుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మాజీ



సైనికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, కెప్టెన్ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు దీపక్‌రెడ్డి, భరత్‌గౌడ్, విమోచన కమిటి సభ్యులు కిరణ్, సంజయ్, రవీందర్‌రావు, డాక్టర్ వెంకట్‌రెడ్డి, శ్రీధర్, సలంద్రి శ్రీనివ్ష?సయాదవ్, సురేష్ ముదిరాజ్, రమ్ష?షగౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కరాటే విజేతలకు ఘన సన్మానం

### ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో క్రేజీ కిడ్స్ సక్సెస్ మీట్.

**తొలి సమయం, పాల్వంచ;సెప్టెంబర్, 13:**
పాల్వంచకు చెందిన ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో క్రేజీ కిడ్స్ విజయోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన టైకా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అదనపు కమాండెంట్ పి. కోటేశ్వరరావు హాజరై విజేతలను అభినందించారు. క్రీడాకారులు ఇదే స్ఫూర్తితో క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అకాడమీ మాస్టర్ కోనే సూరిబాబు మాట్లాడుతూ తమ విద్యార్థులు టైకా కరాటే టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించడం గర్వకారణమన్నారు. విద్యార్థుల విజయానికి నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కరాటే ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ధైర్యం పెంపొందుతాయని, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో కరాటే టోర్నమెంట్ విజేతలు, వారి తల్లిదండ్రులు, అకాడమీ సభ్యులు, కరాటే శిక్షకులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.



# దశదిన కార్యక్రమాలకు హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు

### మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు. కుటుంబ సభ్యులకు పరామర్శ.

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 3:**
ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు పలు దశదిన కార్యక్రమాలకు హాజరై మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మాణిక్యారం, కొమరారం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇల్లందు మండలం మాణిక్యారం గ్రామపంచాయతీ పరిధిలోని యల్లాపురం తండాకు చెందిన ధారావత్ నాగేష్ ఇటీవల మృతి చెందడంతో ఆయన దశదిన కార్యక్రమానికి బానోత్ రాంబాబు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కొమరారం గ్రామపంచాయతీ సొసైటీ వైస్ చైర్మన్ పొలెపల్లి నాగేశ్వరరావు తల్లి పొలెపల్లి సత్తెమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో మాణిక్యారం గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చెన్నూరి శ్రీను, ఆత్మ కమిటీ డైరెక్టర్ పుప్పాల ఉపేందర్, మండల కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి చెన్నూరి కృష్ణ, డాక్టర్ బుచ్చి నారాయణ, నెల్లూరి వెంకటేశ్వర్లు, బానోత్ భానుచందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాలేరు వెంకన్నను పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మిగౌడ్

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 13:**
ఇటీవల అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలేరు వెంకన్నను కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మిగౌడ్ ఆదివారం పరామర్శించారు.?ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకున్న విషయం స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న సమ్మిగౌడ్, వెంటనే ఆయన నివాసానికి వెళ్లాడు.వెంకన్న ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని, కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని, ఆరోగ్యంతో తిరిగి జనంలోకి రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరేటి కొమురయ్య,ఉపాధ్యక్షులు బండారు సత్తయ్య, కార్యదర్శి శీలం యాకన్నా, రాచర్ల రాములు, పేటేరు వెంకన్న, బోయిని ఉప్పలయ్య, కాలేరు రామ్మూర్తి, కొనతం శ్రీనివాస్, బండి అశోక్, దొంతరాబోయిన రమేష్, మంద కొమరయ్య, బత్తుల రమేష్, భారతల రవి,కండ నాగన్న, కండే నాగేష్, గౌండ్ల కళ్యాణ్, అల్లాడి వెంకన్న, సోమరాపు హైదర్, నాగుల వెంకన్న, రాచర్ల నిరంజన్, గొండ్యాల శ్రీనివాస్, గొడిశాల చిరంజీవి, బత్తుల వీరన్న, తీగల దశరథం, ఉమయ్య, నరేటి మల్లేష్, వల్లాల రాజేందర్, శ్రావణ్, కందుకూరి రాంబాబు, కోమీరా ప్రశాంత్, బూరుగడ్డ యాకన్న, రాచర్ల ప్రభాకర్, కాలేరు అవినాష్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆస్పత్రుల్లో 6 నెలల్లో రోబోటిక్ సర్జరీలు

: ప్రభుత్వ వైద్య రంగాన్ని అత్యాధునిక సాంకేతికతతో బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని వైద్య, ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఇందులో భాగంగా వచ్చే ఆరు నెలల్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రులలో (జీజీహెచ్) అడ్వాన్స్‌డ్ రోబోటిక్ సర్జరీ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ సనత్‌నగర్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్)లో ఆదివారం నిర్వహించిన 'స్టేట్ లెవల్ మల్టీ స్పెషాలటీ రోబోటిక్ సర్జరీ వర్క్‌షష?ప'కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.




కొత్తగా నిర్మిస్తున్న ఉస్మానియా ఆస్పత్రితో పాటు ఎంఎన్‌జే క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, టిమ్స్, గాంధీ, నిలోఫర్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, అలాగే ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోని జీజీహెచ్‌లలో రోబోటిక్ సర్జరీ సేవలను విస్తరించనున్నట్లు చెప్పారు. రోబోటిక్ టెక్నాలజీలో 'హబ్ అండ్ స్పోక్' మోడల్‌ను అమలు చేసి, క్రమం తప్పకుండా వర్క్‌షష?పలు నిర్వహించడం ద్వారా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ నిపుణులైన డాక్టర్లను తయారు చేస్తామన్నారు. వైద్య విద్యలో భాగంగా విద్యార్థులు కచ్చితంగా ఆరు నెలల పాటు రోబోటిక్ శస్త్ర చికిత్సలపై శిక్షణ పొందేలా సంస్కరణలు తేనున్నామని, అవసరమైతే దీనికి నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) అనుమతులు కూడా తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

ఇప్పటికే నిమ్స్‌లో గత రెండున్నరేళ్లలో 1,000కి పైగా రోబోటిక్ సర్జరీలు నిర్వహించగా, అందులో 90 శాతానికి పైగా శస్త్రచికిత్సల ఖర్చును రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వమే భరించిందని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచామని తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రతీ టిమ్స్ ఆస్పత్రిని 1000 పడకలతో, నూతన ఉస్మానియాను 2వేల పడకలతో నిర్మిస్తున్నామని, ఇవన్నీ అందుబాటులోకి వస్తే 40వేల పడకలు సమకూరుతాయని చెప్పారు. అలాగే, విదేశీ రోగులకు వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేకంగా హెల్త్ టూరిజం పాలసీ కింద 400 పడకలను కేటాయించామని మంత్రి వివరించారు.

### రోబోటిక్ సర్జరీతో విప్లవాత్మక మార్పులు: డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ

రోబోటిక్ శస్త్రచికిత్స ద్వారా అత్యంత కచ్చితత్వంతో కూడిన చికిత్స సాధ్యమవుతుందని, రోగులు కూడా త్వరగా కోలుకుంటారని భారత రోబోటిక్ సర్జరీ పితామహుడిగా గుర్తింపు పొందిన ప్రముఖ వైద్యుడు సుధీర్ శ్రీవాస్తవ తెలిపారు. టెలి-సర్జరీ సాంకేతికతతో వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న రోగులకు ఆఫీసులో కూర్చునే విజయవంతంగా సర్జరీ చేయవచ్చని చెప్పారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'ఎస్ఎ?సఐ మంత్ర' రోబోటిక్ సిస్టమ్స్ ద్వారా చికిత్స వ్యయం గణనీయంగా తగ్గిందన్నారు. విపత్తులు, అత్యవసర సమయాల్లో సేవలందించేందుకు 'త్రివేణి' రోబోటిక్ బస్సును, డ్రోన్ ద్వారా శస్త్రచికిత్సలు చేసేందుకు 'ఎస్ఎ?సఐ విమాన' టెక్నాలజీని కూడా అభివృద్ధి చేసినట్లు డాక్టర్ శ్రీవాస్తవ వెల్లడించారు.

# వినాయకుడిని పూజిద్దాం ప్రకృతిని కాపాడుకుందాం





**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 13:**
ఇంటింటికీ మట్టి వినాయక విగ్రహాల పంపిణీ పర్యావరణ పరిరక్షణకు కౌన్సిలర్ అజ్మీర వంశీ వినూత్న చర్య ఇల్లందు: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ఇల్లందు పట్టణంలో కౌన్సిలర్ అజ్మీర వంశీ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికీ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు, రసాయన రంగుల వినియోగం వల్ల నీటి వనరులు కాలుష్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, అందువల్ల పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను వినియోగించడాన్ని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అజ్మీర వంశీ మాట్లాడుతూ పండుగల పేరుతో పర్యావరణానికి నష్టం కలిగించడం సరికాదని అన్నారు. ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నీటి వనరులు కాలుష్యం కాకుండా ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని సూచించారు. పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. పండుగ సమయంలో ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా ఇంటింటికీ మట్టి విగ్రహాల పంపిణీ చేపట్టడం పట్ల పలువురు అభినందించారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెయిన్‌కోట్లును పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్),సెప్టెంబర్ 13:**
కేసముద్రం పురపాలక సంఘం కార్యాలయం సిబ్బందికి వర్షాల సమయంలో సిబ్బంది విధులకు హాజరవుతూ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు, వారి ఆరోగ్యం మరియు భద్రతకు ప్రాధాన్యతనిస్తూ రెయిన్‌కోట్లను కేసముద్రం మున్సిపాలిటీ చైర్ పర్సన్ బానోత్ సునీత,కేసముద్రం మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ అందజేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ ధారావత్ కిషోర్ ,బానోత్ బాధ్య నాయక్ ,పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'విజిలెన్స్' దెబ్బకు..1,000 కోట్లు వసూలు

కస్టమ్ మిల్లింగ్ కోసం ఇచ్చిన ధాన్యాన్ని అమ్మేసుకుని ప్రభుత్వానికి కుచ్చుటోపీ పెట్టిన రైస్‌మిల్లర్లపై 'విజిలెన్స్' అస్త్రం సత్ఫలితాలను ఇస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 200కుపైగా రైస్‌మిల్లులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రత్యేక బృందాలతో దాడులు చేపట్టడంతో.. 50 రోజుల వ్యవధిలోనే రూ.1,000 కోట్ల మేర బకాయిలు వసూలుకావడం గమనార్హం. 2022-23లో టెండరు వేసిన ధాన్యాన్ని అమ్ముకున్న రైస్‌మిల్లర్లతోపాటు ఏళ్ల తరబడి బకాయిలున్న మిల్లర్ల నుంచి బకాయిలు వసూలుచేసేందుకు రెండు నెలల క్రితం ప్రభుత్వం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపింది. ఆ బృందాల్లో గ్రేహౌండ్స్, ఆక్టోపస్ కమెండోలను కూడా చేర్చడంతో అక్రమార్కుల్లో భయాందోళన కనిపిస్తోంది. ఈ బృందాల దెబ్బకు ఒక రైస్‌మిల్లరు మూడు రోజుల్లోనే రూ.9 కోట్ల బకాయిలు చెల్లించారని అధికారులు తెలిపారు.

ప్రభుత్వం రైతుల నుంచి మద్దతు ధరకు కొనుగోలుచేసిన ధాన్యాన్ని బియ్యంగా మార్చడం (మిల్లింగ్) కోసం రైస్‌మిల్లులకు పంపుతుంది. మిల్లులు మర ఆడించిన తర్వాత బియ్యాన్ని తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలి. కానీ చాలా మంది మిల్లర్లు ధాన్యాన్ని అమ్మేసుకుని, సొమ్ము చేసుకున్నారు. ప్రభుత్వానికి బియ్యం ఇవ్వకుండా ఎగ్గొడుతూ వచ్చారు. ఇలా గత 12 ఏళ్లలో రైస్‌మిల్లర్ల వద్ద రూ.6,631 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. రైస్ మిల్లుల్లో ధాన్యం మాయంపై వరుసగా కథనాలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని.. మిల్లుల్లో ధాన్యం నిల్వల తనిఖీ, బకాయిలు వసూలు కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపింది.

# 'ఆదర్శ క్రికెటర్'.. ఈ మిస్టర్ డిపెండబుల్




న్యూఢిల్లీ: రాహుల్ ద్రవిడ్ జీవితం నేటి తరం కుర్రాళ్లకో పెద్ద పాఠం. ఇదేదో కేవలం అతడి ఆటను ఉద్దేశించి మాత్రమే కాదండోయ్.. జట్టుకు ఎప్పుడు, ఎక్కడ అవసరమైతే అక్కడ ముందుండేవాడు. అందుకే అతడు 'ది వాల్'గా మారాడు. మిస్టర్ డిపెండబుల్‌గా అందరితో పిలిపించుకొంటూ ఇప్పుడు ఓనర్‌గానూ మారిపోయాడు.

1996లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టిన ద్రవిడ్ తొలుత ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఆ తర్వాత ఒక్కొక్క అడుగు ముందుకేస్తూ మిడిలార్డర్‌కు చేరాడు. కొన్నాళ్లకు వన్‌డౌన్‌లో కీలక ఆటగాడిగా మారిపోయాడు. సచిన్, గంగూలీ, లక్ష్మణ్‌తో కలిసి భారత జట్టుకు వెన్నెముకగా నిలిచాడు. టెస్టుల్లో గంటలతరబడి క్రీజ్‌లో పాతుకుపోయి ది వాల్‌గా అవతరించాడు. ప్రత్యర్థుల బౌలింగ్‌ను తట్టుకొని మిస్టర్ డిపెండబుల్‌గా నిలిచాడు. మరి బ్యాటింగ్‌కే అతడిపై ఇన్ని ప్రశంసలా? అని అనిపించకమానదు. కానీ, జట్టు కోసం ద్రవిడ్ చేసిన త్యాగాలు తక్కువేం కాదు.

ఇప్పుడంటే నాణ్యమైన వికెట్లు కీపర్లు మనకు బోలెడు మంది. దినేశ్ కార్తిక్, ధోని రాక ముందు వరకూ దాదాపు ఆరేడేళ్లపాటు వికెట్ కీపర్ల విషయంలో మనకు గడ్డుకాలమే. ఎప్పుడైతే ధోని అడుగు పెట్టాడో దాదాపు దశాబ్దన్నరపాటు ఎలాంటి ఢోకా లేకుండా పోయింది. కానీ, 1999 నుంచి 2004 వరకూ సరైన బ్యాటింగ్ కమ్ వికెట్ కీపింగ్ ప్లేయర్ లేడంటే నమ్మగలమా? నయాన్ మోంగియా ఉన్నా అతడు వికెట్ కీపింగ్‌లో ఫర్వాలేదు కానీ.. గొప్ప బ్యాటర్‌గా మాత్రం కాలేకపోయాడు. అప్పటికే ఆసీస్‌కు ఆడమ్ గిల్‌క్రిస్ట్, దక్షిణాఫ్రికాకు మార్క్ బౌచర్, శ్రీలంక తరపున కుమార్ సంగక్కర వంటి అద్భుతమైన స్కిల్డ్ బ్యాటింగ్ కమ్ వికెట్ కీపర్లు ఉండేవారు. దీంతో నాటి పరిస్థితులను బట్టి భారత్ తన తుది జట్టులో అదనంగా బ్యాటర్‌ను తీసుకోవాలంటే ఎవరైనా బౌలర్‌పై వేటు వేయాల్సిన పరిస్థితి. అందుకోసం అప్పుడున్న ఆటగాళ్లలోనే ఒకరికి వికెట్ కీపింగ్ బాధ్యతలు ఇచ్చి.. అదనంగా స్పెషలిస్ట్ బ్యాటర్‌ను తీసుకొనేందుకు మేనేజ్‌మెంట్ ఆలోచనలు చేసింది. 'నేనున్నానంటూ' ద్రవిడ్ ముందుకొచ్చాడు. అప్పటికి అతడేమీ అంతర్జాతీయంగా రెగ్యులర్ వికెట్ కీపర్ కాదు. అయినా సరే జట్టు కోసం కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఇలా సుమారుగా 70కిపైగా వన్డేల్లో కీపింగ్ బాధ్యతలను నిర్వర్తించాడు. 2003 వన్డే ప్రపంచ కప్‌లోనూ పలు మ్యాచులకు కీపింగ్ చేశాడు.

క్రికెటర్‌గా కెరీర్‌ను ముగించిన రాహుల్ ద్రవిడ్ భారత జట్టుకు ప్రధాన కోచ్‌గానూ పనిచేశాడు. అంతకుముందు టీమ్‌ఇండియా ‘ఎ’ టీమ్‌కూ శిక్షణ బాధ్యతలు నిర్వర్తించాడు. ఇక ఐపీఎల్‌లోనూ మెంటార్, కోచ్‌గా మారాడు. ఇటీవల ఓ లీగ్‌లో టీ20 జట్టుకు సహయజమాని కావడం గమనార్హం. యూరోపియన్ లీగ్‌లో ఓ జట్టు కొనుగోలులో అతడు భాగస్వామి. చివరిగా: ప్రతిభ ఒక్కటే కాదు.. త్యాగం, కష్టం ఉన్న రాహుల్ ద్రవిడ్ క్రికెటర్‌గా తన కలను నెరవేర్చుకోవడం నుంచి ఓ జట్టుకు యజమానిగా మారడం వరకూ అతడి జీవితం ఇప్పటి తరానికి ఆదర్శప్రాయుడే కదా.. తనపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకొనేందుకు చివరి వరకూ శ్రమించే ద్రవిడ్ నోట ఎప్పుడూ పరుష పదం రాలేదు. తన ఆటతోపాటు వ్యక్తిత్వమే అందుకు అందుకు సమాధానం.

## జూనియర్ హాకీ ఆసియా కప్.. హ్యాట్రిక్ విజేతగా భారత అమ్మాయిలు




మోఖి (చైనా): ఆసియా కప్ జూనియర్ హాకీ టోర్నమెంట్‌లో భారత మహిళల జట్టు విజేతగా నిలిచి స్వర్ణం సాధించింది. చైనాలో జరిగిన ఫైనల్‌లో భారత్ 1-0 తేడాతో గెలుపొందింది. మ్యాచ్‌లో నమోదైన ఏకైక గోల్‌ను భారత క్రీడాకారిణి సానిక చంద్రకాంత్ మనే 17వ నిమిషంలో సాధించింది. భారత మహిళల జట్టు ఈ కప్‌ను గెలుచుకోవడం ఇది వరుసగా మూడోసారి కావడం విశేషం. 2023 ఎడిషన్‌లో దక్షిణ కొరియాను ఓడించి తొలి టైటిల్ సాధించిన భారత్.. 2024 ఎడిషన్‌లో చైనాను మట్టికరిపించి రెండోసారి విజేతగా నిలిచింది. తాజాగా ఆసియా కప్ ఛాంపియన్‌గా అవతరించిన భారత జట్టు జూనియర్ ప్రపంచ కప్‌లో స్థానాన్ని ఖరారు చేసుకుంది. హ్యాట్రిక్ కొట్టిన భారత అమ్మాయిల బృందానికి హాకీ ఇండియా నగదు ప్రోత్సాహం ప్రకటించింది. జట్టులోని ప్రతి క్రీడాకారిణికి రూ.3 లక్షలు, సహాయక సిబ్బందిలో ప్రతి ఒక్కరికీ రూ.1.5 లక్షల నగదు బహుమతి ఇస్తామని తెలిపింది.

## క్రీడా శాఖ జోక్యం.. వెనక్కి తగ్గిన దివ్యాంశి!




న్యూఢిల్లీ: ఆసియా గేమ్స్ నుంచి తప్పించడం అన్యాయమని.. తనకు చావే గతి అని వీడియో విడుదల చేసిన వుషు అథ్లెట్ దివ్యాంశి కాస్త శాంతించింది. కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ కలగజేసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది. గాయం తీవ్రత గురించి ఫెడరేషన్ తనకు నచ్చజెప్పిందని తాజాగా దివ్యాంశి ఓ ప్రకటనలో పేర్కొంది. కోలుకోవడానికి తగినంత సమయం అవసరమని, అందుకే ఎంపిక చేయలేదని వుషు సంఘం వివరణ ఇచ్చినట్లు దివ్యాంశి వెల్లడించింది. మోకాలి గాయం కారణంగా ఆసియా క్రీడల నుంచి పేరును తొలగించడంతో ఆత్మహత్య చేసుకుంటానని దివ్యాంశి హెచ్చరించిన విషయం తెలిసిందే.

"భవిష్యత్తులో భారత్ కోసం పతకాలు సాధించాలంటే ఆరోగ్యం అత్యంత ముఖ్యమని నాకు అర్థమయ్యేలా ఫెడరేషన్ వివరించింది. ఇప్పటి వరకూ నాకు ఫెడరేషన్ అండగా లేదని అనుకున్నా. కానీ, వారి మద్దతు ఉందని అర్థమైంది. 2030 ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించే దిశగా ప్రోత్సహిస్తారనడంలో నాకెలాంటి సందేహం లేదు. గాయం నుంచి పూర్తిస్థాయిలో కోలుకోవాలనేదే ఫెడరేషన్ ఉద్దేశం. కానీ, మొదట్లో నాకు అర్థం కాలేదు. గాయం నుంచి కోలుకోవడం ఎంత ముఖ్యమో క్రీడల మంత్రి వివరించారు. తప్పకుండా మళ్లీ గేమ్‌లోకి అడుగు పెడతా. అందుకు ఫెడరేషన్, సాయ్ పూర్తి మద్దతు ఇస్తున్నాయి. ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెడతా. తదుపరి గేమ్స్ కోసం సన్నద్ధం కావాలని తల్లిదండ్రులు చెప్పారు" అని దివ్యాంశి తెలిపింది.




## బిజినెస్ Business

## ప్రపంచంలోనే పొడవైన స్టీల్ స్లాగ్ రోడ్డు..

### జిందాల్ స్టీల్ గిన్నిస్ రికార్డ్




న్యూఢిల్లీ: జిందాల్ స్టీల్ లిమిటెడ్ కంపెనీ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌గఢ్ వద్ద ప్రపంచంలోనే పొడవైన స్టీల్ స్లాగ్ రహదారిని నిర్మించి ఈ రికార్డును దక్కించుకొంది. ఈ మేరకు కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. స్టీల్ తయారీ ప్రక్రియలో వెలువడే చెత్తను స్టీల్ స్లాగ్‌గా పిలుస్తారు.

సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌తో జిందాల్ స్టీల్ కంపెనీ జట్టుకట్టి.. దాదాపు 2 లక్షల టన్నుల ప్రాసెస్ చేసిన స్టీల్ స్లాగ్‌తో 1.85 కిలోమీటర్ల పొడవైన రోడ్డును నిర్మించింది. సాధారణ రోడ్లతో పోలిస్తే.. స్టీల్ స్లాగ్ రహదారులు ఎక్కువ కాలం మన్నుతాయని శాస్త్రీయంగా తేలింది. 30-40 శాతం వరకు ఖర్చు తగ్గుతుంది. నిర్వహణ వ్యయాలు కూడా తక్కువే. శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక రంగాల కలయికతో దేశ నిర్మాణానికి అవసరమైన విలువైన వనరులను తయారు చేయొచ్చని ఇండియన్ స్టీల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, జిందాల్ స్టీల్ లిమిటెడ్ ఛైర్మన్ నవీన్ జిందాల్ తెలిపారు. ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడానికి వ్యర్థాల నుంచి సంపద సృష్టించొచ్చని అన్నారు. స్టీల్ స్లాగ్‌ను రోడ్డు నిర్మాణంలో విలువైన వనరుగా అభివర్ణించారు.

## భాగ్యనగరంలో తగ్గిన రియల్ జోరు...

**నిలబెడుతున్న ఐటీ, జీసీసీలు**

**హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వృద్ధిలో మందగమనం**

**నివాస గృహాల అమ్మకాలు తగ్గినా నిలకడగా ఉన్న ధరలు**

**రికార్డు స్థాయిలో ఆఫీస్ స్పేస్ లీజింగ్, జీసీసీలదే కీలక పాత్ర**

**రియల్టీకి అండగా నిలుస్తున్న ఐటీ ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు**

**అందుబాటు ధరలు సవాల్‌గా మారుతున్నాయని నిపుణుల విశ్లేషణ**



హైదరాబాద్: కొన్నేళ్లుగా అనూహ్యమైన వృద్ధిని నమోదు చేసిన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం ఇప్పుడు కాస్త నెమ్మదించింది. నివాస గృహాల విక్రయాలు మందగించినప్పటికీ, రికార్డు స్థాయిలో ఆఫీస్ స్పేస్ లీజింగ్, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) విస్తరణతో ఉద్యోగాల ఆధారిత డిమాండ్ బలంగా ఉంది. దీంతో రియల్టీ రంగం కుప్పకూలిపోయే ప్రమాదం ఏమీ లేదని, కాస్త జాగ్రత్తపడే దశలోకి ప్రవేశించిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక ప్రకారం, 2026 ప్రథమార్థంలో హైదరాబాద్‌లో 19,249 నివాస గృహాల అమ్మకాలు జరిగాయి. ఇది గతేడాదితో పోలిస్తే కేవలం ఒకశాతం మాత్రమే అధికం. కొత్త ప్రాజెక్టుల ప్రారంభం 2 శాతం తగ్గి 20,466 యూనిట్లుగా నమోదైంది. అయితే, ఇళ్ల సగటు ధరలు మాత్రం 7 శాతం పెరిగి చదరపు అడుగుకు రూ. 8,258కి చేరాయి. అమ్ముడుకాని ఇళ్ల సంఖ్య 3 శాతం పెరిగి 56,095 యూనిట్లకు చేరింది. గచ్చిబౌలి, కొండాపూర్, కోకాపేట, నియోపోలిస్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి పశ్చిమ హైదరాబాద్ ప్రాంతాలు ఇప్పటికీ మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి.

అయితే, క్రెడాయ్ హైదరాబాద్-క్రి మ్యాట్రిక్స్ నివేదికలో భిన్నమైన గణాంకాలు వెల్లడయ్యాయి. ఈ నివేదిక ప్రకారం, ఈ ఏడాది ప్రథమార్థంలో అమ్మకాలు 13 శాతం తగ్గి 26,068 యూనిట్లుగా నమోదయ్యాయి.

నివాస గృహాల మార్కెట్ మిశ్రమంగా ఉన్నప్పటికీ, వాణిజ్య సముదాయాల మార్కెట్ మాత్రం దూసుకుపోతోంది. 2026 ప్రథమార్థంలో ఆఫీస్ స్పేస్ లావాదేవీలు 29 శాతం పెరిగి రికార్డు స్థాయిలో 7.5 మిలియన్ చదరపు అడుగులకు చేరాయి. ఇందులో జీసీసీల వాటానే 45 శాతం (3.4 మిలియన్ చదరపు అడుగులు) ఉండటం గమనార్హం. ప్రస్తుతం నగరంలో 515కు పైగా జీసీసీలు ఉండగా, వీటిలో 3 లక్షల మందికి పైగా నిపుణులు పనిచేస్తున్నారు. రాబోయే 3-5 ఏళ్లలో జీసీసీల ద్వారా మరో 8-12 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌కు డిమాండ్ ఏర్పడవచ్చని అనరాక్ రీసెర్చ్ అంచనా వేసింది. "జీసీసీల విస్తరణ నగరంలో రియల్ ఎస్టేట్ డిమాండ్‌ను గణనీయంగా పెంచుతోంది" అని అనరాక్ గ్రూప్ ఛైర్మన్ అనూజ్ పురి తెలిపారు.

మరోవైపు, ప్రతిపాదిత మెట్రో ఫేజ్-2, రీజినల్ రింగ్ రోడ్ వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు కూడా రియల్టీ అంచనాలను ప్రభావితం చేస్తున్నాయి. అయితే, పెరుగుతున్న ధరల వల్ల అందుబాటు ధరల్లో ఇళ్లు దొరకడం సవాలుగా మారుతోంది. డెవలపర్లు ఎక్కువగా ప్రీమియం ప్రాజెక్టులపై దృష్టి పెడుతున్నారు.

మొత్తం మీద హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఒక పరిణితి చెందిన దశకు చేరుకున్నట్లు కనిపిస్తోంది. ఉద్యోగ కల్పన, మౌలిక సదుపాయాలు, అందుబాటు ధర వంటి అంశాలే భవిష్యత్తులో ఈ రంగం వృద్ధిని నిర్దేశించనున్నాయని స్పష్టమవుతోంది.

## ఏఐ స్పీడుకు కళ్లెం వేయాల్సిన టైమొచ్చింది

**టెక్ దిగ్గజాలు**



న్యూఢిల్లీ: కృత్రిమ మేధ శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న తీరు ఆందోళన కలిగిస్తోంది. రానున్న పదేళ్లలో 10 శాతానికి పైగా మనుషులు ఏఐ కారణంగా ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని ఆంత్రోపిక్‌కు చెందిన పరిశోధకుడు ఇవాన్ హుబింగర్ ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. తాజాగా ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ సైతం కృత్రిమ మేధతో ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. ఈ సాంకేతిక వేగానికి ఇకనైనా కళ్లెం వేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏఐ సామర్థ్యాల పెంపును తగ్గించాలని కంపెనీలను కోరారు. ఓపెన్‌ఏఐ సీఈవో సామ్ ఆల్ట్‌మన్ , ఎక్స్‌ఏఐ అధిపతి ఎలాన్‌మస్క్ సైతం డారియో అభిప్రాయానికి మద్దతు పలికారు.

స్వయంగా తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకునే సూపర్‌ఇంటెలిజెన్స్ వ్యవస్థలను రూపొందిస్తుండడంతో.. తమను తాము మెరుగుపరుచుకునే సామర్థ్యం వ్యవస్థల్లో పెరుగుతోందని డారియో ఆందోళన వ్యక్తం చేశారు. అదే సమయంలో కృత్రిమ మేధకు చెందిన ఏజెంట్లు బాహ్య వ్యవస్థలను యాక్సెస్ చేయడానికి ప్రయత్నిస్తున్న విషయాలను గుర్తు చేశారు. ఏఐని ఇలాగే వదిలేస్తే అది త్వరలోనే స్వయంప్రతిపత్తి గల వ్యవస్థలను సృష్టిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మరో 6-12 నెలల్లో ఆ సమూహం మొత్తం ఇంటర్నెట్‌ను స్వాధీనం చేసుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అదే జరిగితే కొన్ని వందల బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు.

### మనీ మ్యూల్ ఖాతాలకు కొత్త నిబంధనలు


అయితే, తాను సాంకేతిక పురోగతిని పూర్తిగా నిలిపివేయాలని చెప్పట్లేదన్నారు. దానికి బదులుగా, కంపెనీలు తమ మోడళ్ల భద్రతను మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రతా చర్యలను బలోపేతం చేయడానికి ఏఐ కంపెనీలకు మరింత సమయం అవసరమని డారియో పేర్కొన్నారు. కృత్రిమ మేధ వేగానికి బ్రేకులు వేయడానికి మూడు-దశల ప్రణాళిక ను వివరించారు. ఇరాన్‌కు మద్దతిస్తోన్న యెమెన్‌లోని హూతీలు క్షిపణులను అభివృద్ధి చేయడానికి తమ ఏఐ చాట్‌బాట్ క్లాడ్‌ను ఉపయోగిస్తున్నట్లు ఆంత్రోపిక్ ఇటీవల తమ నివేదికలో పేర్కొంది. ఈ నేపథ్యంలో డారియో తాజా హెచ్చరికలు చేయడం గమనార్హం.



# 'సలార్' ఫైట్ పాక్‌లో కాపీ.. అసలు నిజమేంటి?

పాన్ ఇండియా స్టార్ అయిన తర్వాత ప్రభాస్ చేసిన ఫుల్ లెంగ్త్ యాక్షన్ సినిమా 'సలార్'. కేజీఎఫ్ తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించేసరికి ఈ మూవీపై విపరీతమైన అంచనాలు ఏర్పడ్డాయి. కానీ విడుదల విషయంలో పలుమార్లు వాయిదా పడటంతో ఎందుకనో థియేటర్లలో సరిగా ఫెర్ఫార్మ్ చేయలేదు. కానీ తర్వాత కాలంలో ఓటీటీ, టీవీలో ప్రసారమైన తర్వాత విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఇప్పటికీ ఏదో ఒక సందర్భంలో 'సలార్' గురించి వినిపిస్తూనే ఉంటుంది. కానీ రీసెంట్‌గా కొన్నిరోజుల నుంచి 'సలార్' ఫైట్ సీన్‌ని పాకిస్తాన్‌కి చెందిన ఓ సినిమాలో కాపీ కొట్టారని చెప్పి సోషల్ మీడియాలో ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది. కానీ ఇది ఏ మాత్రం నిజం కాదు. పాక్‌కి చెందిన హసీబ్ బిలాల్ అనే ఇన్ఫ్లుయెన్సర్.. ఏఐ ఉపయోగించి 'సలార్' స్ఫూర్తిగా తన ప్రతిరూపంలో వీడియో సృష్టించి దానిని తన ఇన్ స్టాలో పోస్ట్ చేశాడు. చూడటానికి ఇది రియల్‌గా ఉండేసరికి చాలామంది ఇది నిజమని అనుకుంటున్నారు. ఇకపోతే ప్రస్తుతం ఫౌజీ, స్పిరిట్, కల్కి 2 సినిమాలతో ప్రభాస్ బిజీగా ఉండగా.. మరోవైపు ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్‌తో 'డ్రాగన్' చేస్తున్నాడు. మరి వీళ్లు ఈ ప్రాజెక్టులు పూర్తి చేసిన తర్వాత 'సలార్ 2' కోసం కలుస్తారేమో చూడాలి? దీని కోసం ప్రభాస్ ఫ్యాన్స్ కాస్త గట్టిగానే ఎదురుచూస్తున్నారు.

# రచ్చ లేపడానికి రెడీ.. ఒక్క పోస్టుతో 'స్వయంభూ'పై అంచనాలు పెంచేసిన నిఖిల్



యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా పీరియాడిక్ చిత్రం 'స్వయంభూ'పై అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై నిఖిల్ తాజాగా ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ పంచుకున్నారు. ఒకే సినిమా కోసం 175 రోజులు షూటింగ్ చేయడం, 2500 గ్రాఫిక్స్ షాట్లు ఉండటం తన కెరీర్‌లో ఇదే తొలిసారని ఆయన తెలిపారు. మంచి ప్రయత్నాలకు సమయం పడుతుందని, త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు నిఖిల్ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ""స్వయంభూ' ఒక పాన్ ఇండియా చిత్రంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మంచి పనులకు సమయం పడుతుంది. మేము దాదాపు ఆ దశకు చేరుకున్నాం. ఒకే సినిమా కోసం 175 రోజులు షూట్ చేస్తానని, 2500 గ్రాఫిక్స్ షాట్లు ఉంటాయని నేను ఎప్పుడూ ఊహించలేదు. కానీ... రచ్చ లేపడానికి రెడీ. త్వరలోనే విడుదల తేదీ ప్రకటన ఉంటుంది" అని పేర్కొన్నారు. ఈ పోస్ట్‌తో సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి నెలకొంది. ఇటీవల హీరోయిన్ సంయుక్త పుట్టినరోజు సందర్భంగా, ఆమె పోషిస్తున్న 'భూమి' పాత్రకు సంబంధించిన ఒక బీటీఎస్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో యాక్షన్ సన్నివేశాల కోసం ఆమె పడిన కష్టం స్పష్టంగా కనిపించింది. ఈ సినిమా కోసం సంయుక్త ఎంతో ధైర్యంగా ఒక ప్రమాదకరమైన స్టంట్ చేశారని దర్శకుడు భరత్ కృష్ణమాచారి గతంలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లిలో చిత్రీకరించిన ఒక సన్నివేశంలో, కింద నది ప్రవహిస్తుండగా కేవలం ఒకే ఒక్క హార్నెస్ సాయంతో ఆమె రెండు రోజుల పాటు తాడుపై వేలాడుతూ పర్వతాన్ని అధిరోహించారని వివరించారు. ఈ సినిమా కోసం హీరో నిఖిల్ కూడా వియత్నాం వెళ్లి మార్షల్ ఆర్ట్స్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. రెండు చేతులతో కత్తి యుద్ధం చేయడంలో ఆయన ప్రావీణ్యం సంపాదించారు. కేవలం హీరో, హీరోయిన్లు మాత్రమే కాకుండా సినిమాలో నటించిన వందలాది మంది సహాయ నటీనటులకు కూడా వియత్నాం నుంచి వచ్చిన నిపుణులతో కత్తి యుద్ధంలో శిక్షణ ఇప్పించారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో దాదాపు 60 రోజుల పాటు భారీ క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. భారతీయ సాంస్కృతిక వారసత్వపు మూలాలతో, ఒక యోధుడి గాథ ఆధారంగా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. భారీ తారాగణం, అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న 'స్వయంభూ' విడుదల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# నా సినిమాలను నేను చూడలేను

ప్రముఖ బాలీవుడ్ నటి ప్రీతి జింటా కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కొంత విరామం తర్వాత ఆమె 'వైబ్' అనే యాక్షన్ కామెడీ మూవీతో పాటు 'బట్వారా 1947' చిత్రం గ్రాండ్ రీఎంట్రీ ఇస్తోంది. 'వైబ్'లో ఆమె 'మేడమ్ హెచ్' అనే పవర్‌ఫుల్ సూపర్ స్పై పాత్రలో కనిపించనున్నారు. వంశిక ధీర్, కునాల్ ఖేము, స్పర్ష్ శ్రీవాస్తవ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా జరిగిన ప్రమోషన్లలో నటి వంశిక ధీర్ మాట్లాడుతూ... పెద్ద తెరపై తనను తాను చూసుకున్నప్పుడు 'ఇంపాస్టర్ సిండ్రోమ్' అనిపించిందని చెప్పగా, ప్రీతి జింటా ఆసక్తికరంగా స్పందించింది. ఇన్ని ఏళ్ల అనుభవం ఉన్నా, ప్రతి కొత్త పాత్ర చేసేటప్పుడు 'చేయగలనా, లేదా?' అనే సందేహం తనకూ వస్తుందని ఆమె చెప్పింది. "నేను నా సినిమాలను స్క్రీన్ పై ఎప్పుడూ చూడలేను. థియేటర్‌లో కూర్చోవడం చాలా ఇబ్బందిగా ఉంటుంది. సినిమా చూస్తున్నంతసేపు ఈ సీన్ ఇంకా బాగా చేసి ఉంటే బాగుండేది అనే ఆలోచనే వస్తుంది" అని ప్రీతి వెల్లడించింది.



## మహిళలు మాత్రమే తాళి వేసుకోవాలా.. పెళ్లి గుర్తుగా పురుషులు కూడా ఏదైనా ధరించాలి: నటి నమిత



ఒకప్పుడు దక్షిణాది చిత్ర పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న నటి నమిత... పెళ్లి చేసుకున్న తర్వాత సినిమాలకు దూరంగా ఉంటున్నారు. తాజాగా వివాహ వ్యవస్థ, మహిళలపై అమలవుతున్న సంప్రదాయ నిబంధనలపై చేసిన వ్యాఖ్యలతో మరోసారి చర్చల్లో నిలిచారు. వివాహం అనేది ఇద్దరు వ్యక్తుల జీవితాలను, భావోద్వేగాలను కలిపే సమానమైన బంధమని... అలాంటప్పుడు పెళ్లికి సంబంధించిన నియమాలు, బాధ్యతలు కేవలం మహిళలకే ఎందుకు పరిమితం కావాలని ఆమె ప్రశ్నించడం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. వివాహ ఆచారాల గురించి మాట్లాడుతూ... పెళ్లి తర్వాత మహిళలు ఎలా ఉండాలి, ఏం ధరించాలి, ఏయే సంప్రదాయాలను పాటించాలి అనే విషయంలో సమాజంలో ఎన్నో నియమాలు ఉంటాయని నమిత అన్నారు. కానీ పురుషుల విషయంలో ఇలాంటి నిబంధనలు, ఆంక్షలు చాలా తక్కువగా ఉండటం సరైనది కాదని... మారుతున్న కాలానికి అనుగుణంగా అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా వివాహానికి గుర్తుగా మహిళలు మాత్రమే తాళిబొట్టు ఎందుకు ధరించాలని, పెళ్లయిందనే గుర్తింపుగా పురుషులు కూడా ఏదో ఒక గుర్తును ఎందుకు ధరించకూడదని ఆమె అన్నారు. నమిత చేసిన ఈ వ్యాఖ్యలకు సోషల్ మీడియాలో నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. ఆధునిక కాలంలో భార్యాభర్తలిద్దరికీ సమాన హక్కులు, ప్రాధాన్యత ఉండాలని కోరుకునే కొందరు నెటిజన్లు ఆమె వ్యాఖ్యలను సమర్థిస్తుండగా... మరికొందరు మాత్రం తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యతను అర్థం చేసుకోకుండా ఇలా ప్రశ్నించడం సరికాదని విమర్శలు గుప్పిస్తున్నారు.



# వెంకీ-త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం' టీజర్ ఇదిగో.. నవ్వులతో మొదలై థ్రిల్లింగ్ మలుపు!

తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంబినేషన్లలో విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌లది ఒకటి. ఈ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' (హౌస్ నెం: 47 / ఘాఖ 47) సినిమా నుంచి అభిమానులకు అదిరిపోయే ట్రీట్ వచ్చింది. తాజాగా విడుదలైన ఈ చిత్రం టీజర్, అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఆద్యంతం వినోదాత్మకంగా సాగుతూ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది. టీజర్ ఆరంభం నుంచి త్రివిక్రమ్ మార్క్ స్పష్టంగా కనిపించింది. సరికొత్త లుక్‌లో కనిపించిన వెంకటేశ్, తనదైన కామెడీ టైమింగ్, డైలాగ్ డెలివరీతో కట్టిపడేశారు. "డబ్బు సబ్బు లాంటిది రా, చేతులు కడుక్కోవడానికే పనికొస్తుంది", కుటుంబం అప్పుల లెక్కలు చెప్పే సన్నివేశాలు, వంటింట్లో జరిగే సంభాషణలు ప్రేక్షకుల పెదాలపై నవ్వులు పూయించాయి. మధ్యతరగతి కుటుంబం ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను వినోదాత్మకంగా చూపిస్తూనే, కథలో కీలక మలుపును పరిచయం చేశారు. కుటుంబమంతా కలిసి 'ఘాఖ 47' అనే పేరున్న ఓ డ్యూప్లెక్స్ ఇంట్లోకి మారడంతో కథ మరో స్థాయికి వెళుతుంది. అంతా సంతోషంగా సాగుతున్న సమయంలో ఓ క్రైమ్ సంఘటన జరగడం, విలన్ ఎంట్రీతో టీజర్ ఒక్కసారిగా సీరియస్ టర్న్ తీసుకుంటుంది. దీంతో ఈ సినిమా కేవలం కుటుంబ కథ మాత్రమే కాదని, ఇందులో థ్రిల్లింగ్ అంశాలు కూడా ఉన్నాయని స్పష్టమవుతోంది. కామెడీ, ఎమోషన్స్, సస్పెన్స్‌తో కూడిన ఒక సంపూర్ణ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను త్రివిక్రమ్ సిద్ధం చేసినట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. ఈ చిత్రంలో వెంకటేశ్ సరసన 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. నారా రోహిత్, దివ్యేందు శర్మ, నివేదా పేతురాజ్, రావు రమేశ్, వెన్నెల కిశోర్ వంటి భారీ తారాగణం ఈ సినిమాలో భాగమయ్యారు. తమన్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు అదనపు ఆకర్షణగా నిలిచింది. నిర్మాతలు ఈ చిత్రాన్ని గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. విడుదలైన కొద్ది గంటల్లోనే విశేష స్పందన రాబట్టుకున్న ఈ టీజర్, సినిమాపై ఉన్న అంచనాలను తారాస్థాయికి చేర్చింది.

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...